తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
15 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు..అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్ధపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు..మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఎర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు...4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు.వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్కుటం తిరుపతి



**గంభీరావుపేట, సెప్టెంబర్ 14 (జనం సాక్షి ):** అధికారం లోకి వస్తె పెన్షన్లు పెంచుతామని ఎలక్షన్ మానిఫెస్టో లో చెప్పి అధికారం లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సెప్టెంబర్ 15 రోజున రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయల ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంభీరావుపేట లో జరిగే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి అన్నారు. వికలాంగులు, వితంతువులు,, బీడీ, నేత కార్మికులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనిగరపు నరేష్ వర్మ, ఇరిగి సందీప్, ఇరిగి పర్శరాములు, గ్యార శంకర్, గొల్లపల్లి స్వామి, తుడుం ప్రశాంత్, గొల్లపల్లి తిరుపతి, శనిగరపు ప్రవీణ్, ఎర్రోళ్ల శ్రీహరి, ఇరిగి ప్రవీణ్, మోతే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాది 4వ స్థానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి)** జాతీయ మెగా లోక్-అదాలత్ కేసుల పరిష్కారం లో నిజామాబాద్ జిల్లా 4వ స్థానంలో నిలిచిందని సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ అదాలత్ లో 7 వేల 4 వంద ల 44 కేసులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల

మిగతా 7లో



## రైతులకు అందుబాటులో 2250 యూరియా బస్తాలు

### మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజని

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో గ్రామాల్లో అందుబాటులో ఉన్న డీసీఎంఎస్, టిఆర్ఎస్కె సెంటర్ల ద్వారా 100 మెట్రిక్ టన్నులు అనగా 2250 బస్తాలు యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజని ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా గురించి రైతుల ఎవరూ ఆందోళన కింద వద్దని, తమ తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి వారి ద్వారా యూరియా బస్తాలు పొందవలసిందిగా కోరారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గము తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంది..

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు...



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 14 జనంసాక్షి** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు జీవనాధారంగా,అండగా మారుతున్నాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట, గాంధారి,లింగంపేట్ మండలాలకు చెందిన లబ్ధిదారులైన 53 మందికి 17 లక్షల 57,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్రావు మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను పంపిణీ చేయడం తనకు వ్యక్తిగత సంతృప్తిని ఇస్తుందన్నారు. అనారోగ్యానికి గురైనవారికి మెరుగైన వైద్యం అందించడానికి తన వద్ద ఉన్న టీం 24 గంటలు పని చేస్తుందన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదలకు వైద్యరంగం ద్వారా అనేక సేవలు అందిస్తుందని తెలిపారు.వైద్య అవసరాలకు ఎవరైనా సహాయం కావాలంటే ఎల్లప్పుడూ తాను సహాయం అందించడంలో అందుబాటులో ఉండి ముందుంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఆరోగ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాలకు జీవన ఆధారంగా మారాయని అవసరమైన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సరైన విధంగా సహాయం అందజేయడమే మాబాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోని మొదటి స్థానంలో ఉందని ఈ విషయాన్ని గర్వంగా చెప్పగలగడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు వస్త్రం నాయక్, శంకర్,లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్,శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్,సంతోష్,వజ్ర నాయక్,బన్సీ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు..



**గంభీరావుపేట సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం మిగిలిపోయిన సీట్లకు దోస్త్ ద్వారా స్పాట్ ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలిపారు , ఈ నెల 15,16 తేదీలలో విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అప్లికేషన్లు సమర్పించవచ్చు. జీవో, రిజర్వేషన్ల ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి. స్థానిక, స్థానికేతర విద్యార్థులు అర్హులు.అయితే స్పాట్ అడ్మిషన్ పొందిన వారికి ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్ షిప్ వర్తించవు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్ లతో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ కో ఆర్డినేటర్ వి.కవిత ను సంప్రదించగలరు. కోరారు

## మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కోంఢ్ర వెంకన్న గౌడ్



**మంథని, (జనంసాక్షి) :** గౌడ జన హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ సర్పంచ్ కోంఢ్ర వెంకన్న గౌడ్ నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ జాతీయ జెంఢ్రల్ సెక్రటరీ రాగుల సిద్ధి రాములు గౌడ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.గీత కార్మికుల హక్కుల కొరకు రాష్ట్ర జాతీయ నాయకులతో కలిసి పోరాటం చేస్తానని తెలియజేసారు. అదేవిదంగా ప్రమాద వసత్తు తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేసియా, గాయల పాలైన వారికీ 5 లక్షల రూపాయలు అందించాలని, తాటి చెట్లు ఎక్కే ప్రతీ గీత కార్మికునికి ద్విచక్ర వాహనాలు అందించాలని రాష్ట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తనపై నమ్మకంతో మూడవసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అమరవేణి నర్సగౌడ్ కి, రాగుల సిద్ది రాములు గౌడ్ కి, రాష్ట్ర జిల్లా నాయకులకు వెంకన్న గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం




**గోదావరిఖని, జనంసాక్షి :**మృతి చెందిన సింగరేణి అద్దె వాహానాల యాజమానుల సంఘం అధ్యక్షులు తోట సమ్మయ్య కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన రామగుండం ఏరియా -1 అద్దె వాహనాల యాజమానులు.సింగరేణి భూనిర్వాసితుడు రామగుండం ఏరియా 1 అద్దె వాహన యజమానుల ప్రెసిడెంట్ తోట సమ్మయ్య ఇటీవల అనారోగ్య కారణాలవల్ల అకాల మరణానికి చింతిస్తు వారి పెద్ద కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు రామగుండం ఏరియా-1 ఓనర్స్ అసోసియేషన్ తరపున లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సమ్మయ్య చిత్రపటం దగ్గర నివాళులు అర్పించి లక్ష రూపాయలు చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెబ్బేట మల్లేష్,తోడేటి సదానందం, మారపెల్లి నవీన్, గొనె కుమారస్వామి, ఏలువాక సతీష్, కోయద శంకర్, సుందిళ్ల నాగరాజు, వడ్లకొండ రాజు,గాదవీన రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో సిరిసిల్ల



**ముస్తాబాద్ సెప్టెంబర్ 14 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాదిగల ఐక్య వేదిక కోర్ కమిటీ నాయకులు కత్తెర దేవదాస్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా ఏ నాయకులొచ్చిన రాజకీయంగా ఎదిగనివ్వడం లేదు , మాగిలమంత ఏకమై మన సత్తా ఏంటిదో సిరిసిల్లలో నిరూపించాలి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలో 22 గ్రామాల మాదిగల బంధువులు మహిళలు అక్కచెల్లెళ్ళు అన్న తమ్ముళ్లు తరలి రావాలి, ఆత్మీయ బంధువులు సన్మాన మహాత్మ సభ మాదిగ మంత్రులను ఎమ్మెల్యేలను సన్మాన సభను విజయవంతం చేయడానికి ఈనెల 16 మంగళవారం కె కన్వెక్షన్ ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు సిరిసిల్ల సభ మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంకని భాను, బొడ్డు రాములు, గుండెలీ రాజలింగం, సుంచు మల్లన్న, కొమ్మేట రాజు, కొల్లూరి నాగరాజు, ముక్కగున శేఖర్, మహేష్, శీలం వెంకటేష్, మచ్చ రాజు, నల్ల రాజు, నల్ల ఎల్లయ్య మాదిగ దండోరా నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా నియమితు లైన ఎస్. ఎస్. అన్వర్ తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమి తులైన అబ్దుల్ రఫీక్,దాసరి గట్టయ్యలను ఆదివారం మేరాజ్ హైమద్ ఖాన్, మైనార్టీ సెల్ నాయకులు, మహమ్మద్ జావిద్, హైమద్ లు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14 (జనం సాక్షి):**కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో లాభాలు కలుగుతాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందడమే కాకుండా మానసిక ఉల్లాసం పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలర్స్కేటింగ్ అసోసియేషన్ వాడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో నిలిపే ప్రయత్నం చేయాలని వారు చెప్పారు. రోలర్ స్కేటింగ్ చాలా క్రేజ్ ఉన్న క్రీడ అని ముఖ్యంగా అగ్రదేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీలో ఈ క్రీడకు చాలి ప్రాముఖ్యత ఉన్నదని మనదేశంలో సైతం ఈ క్రీడను చాలా మంది ఎంపిక చేసుకున్నారని, రూరల్ స్కేటింగ్ అద్భుతమైన క్రీడగా అభివర్ణిస్తూ వివిధ రకాల క్రీడలు రోలర్ స్కేటింగ్ లో ఉన్నాయని వాటన్నింటి పట్ల పట్టు సాధించిన వారికి తప్పనిసరిగా రోలర్ స్కేటింగ్ లో ఎటువంటి భయం లేకుండా విజయాలను చాలా సులభంగా సాధించగలుగుతారని అభిప్రాయపడ్డారు. పోటీల ప్రారంభోత్సవానికి ముందు వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ఈ పోటీలు రెండు రోజులపాటు 5 నుండి 7 సంవత్సరాలు, 7 నుండి 9 సంవత్సరాల, 9 నుండి 11 సంవత్సరాలు, 11 నుండి 14 సంవత్సరాల విభాగాలలో నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులకు త్వరలో హైదరాబాద్లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు. క్రీడారంగా అభివృద్ధికి నరేందర్ రెడ్డి చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఈ పోటీలు రెండు రోజులపాటు కొనసాగుతాయని రెండో రోజున బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ.విజయభాస్కర్, జిల్లా శాఖ అధ్యక్షులు గట్టు అనిల్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు వీరన్న, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసత్యపు ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు చందర్, మధుకర్‌లు మానుకోవాలి

### పెద్దపల్లి జిల్లా యువజన ఉపాధ్యాక్షుడు ఇరికి మహేష్




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్యేలు కొరుకంటి చందర్, పుట్ట మధుకర్ తమ నాయకులపై చేస్తున్న ఆరోపణలు వెంటనే మానుకోవాలని జిల్లా ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ఇరికి మహేష్ అన్నారు. ఆదివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్ చేసిన వ్యాఖ్యలపై ఖండించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే చందర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత 21 నెలలుగా పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 900 కోట్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఈ ప్రాంతం హక్కు 1800 పవర్ ప్లాంట్ తిరిగి నిర్మించి ఈ ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అక్రమ నిర్మాణాలను రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయడం జరుగుతుందని దానికి శాసనసభ్యుడుకి సంబంధం లేదని చట్టం తన పని తాను చేసుకపోతుందని మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్ ఆ విషయం తెలుసుకోవాలన్నారు.ఈఎస్ఐ దవాఖనను తిరిగి ఈ పారిశ్రామిక ప్రాంతంలోకి తీసుకోని వచ్చి 150 కోట్లుతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన ఘనత రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్‌దేనన్నారు.సింగరేణి ఒప్పందం కార్మికులులకు 5వేల లాభాల వాటాను ఇప్పించిన ఘనత రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్ బాబుకు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ గార్లకే దక్కుతుందన్నారు. పవర్ ప్లాంట్ తిరిగి ఈ ప్రాంతంలో నిర్మించడం కోసం ప్రజా అభిప్రాయ సేకరణ చేసి ముందుకు తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖామంత్రి డి. శ్రీధర్ బాబులపై, దేవాలయం ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యాపై మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుమన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నిర్మాణం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా 02 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మంథని, కమాన్‌పూర్, ముత్తారాం, రామగిరి, పాలకుర్తి మండలానికి సాగునీరు అందించిన ఘనత శ్రీధర్ బాబుదేనన్నారు.. కాళేశ్వరం నీళ్లు ఈ పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరానికి ఒక గుంట భూమికి సాగునీరు ఇవ్వలేదని, అన్ని కానీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని. మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంగ్రెస్ పార్టీ పై మంత్రిపై, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మల్లరెడ్డి తిరుపతి రెడ్డి, మోత్కుకు అవినాష్, యండి ఫాయజ్, సారయ్య నాయక్, గోసుకుల సతీష్, కర్ర నవీన్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సుందరం ఫౌండేషన్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని ఇస్లాం నగర్ లో నివసిస్తున్న ఖాదీర్-సాదేఖ కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం 3,564/- రూపాయలు, న్యూ ఎస్సీ కాలనీలో ఉంటున్న ఆరెల్లి వెంకటేష్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ కి చెందిన కుంభం కనకయ్య కుడి కాలు ఇన్ఫెక్షన్ ఐన కారణంగా తీసేయ్యడంతో ఇంటివద్దే ఉంటున్న ఇతనికి 25 కేజీల బియ్యం, ఇదే గ్రామపంచాయతికి చెందిన రాజేంద్రనగర్ లో వుంటూ, కూలిపని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఉప్పరి శ్రీనివాసు అనారోగ్యం కారణంగా ఇంటివద్దే వుండటంతో ఇతనికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, కుక్క ప్రసాద్, మాజీ వార్డ్ మెంబెర్ తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

## కన్నతల్లిని హత్య చేసిన కుమారుడు



. **సెప్టెంబర్ 14 (జనంసాక్షి)పిట్లం** మండల పరిధిలోని బొల్లక్ పల్లి గ్రామ శివారులోని మంజీరా నదిలో గురువారం నాడు గుర్తు తెలియని మహిళ శవం వయస్సు సుమారు గా 70 కనిపించింది. ఈ విషయం పై గ్రామపంచాయతీ కార్యదర్శి గంగుల శివాజీ ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గుర్తు తెలియని మహిళ శవం ఫోటోలను సీసీ కెమెరా ఫుటేజ్ లు సేకరించి తేదీ 12.09.2025 నాడు ఉదయం 6 గంటలకు బోర్లం గ్రామ పెద్దలు ఒక వ్యక్తి ఏ-2 గారిని నువ్వు మరియు ఎర్రోళ్ల బాలయ్య ఇద్దరు కలిసి సాయవ్వ ను ఆస్పత్రికి తీసుకెళ్లినారు కదా ఏమైంది అని అడుగగా ధానికి అతను గ్రామ పెద్ద మనుషులకు హత్య జరిగిన విధానాన్ని వివరించాడు. ఎర్రోళ్ల బాలయ్య వయస్సు 46 తన తల్లి సాయవ్వ ఆరోగ్యం బాగాలేదని, ఇంట్లోనే పడుకున్న దగ్గరే మల మూత్ర విసర్జన చేస్తున్నది, ఇంట్లో చూసుకోవడానికి ఎవరూ లేరని, ఇల్లు వాసన వస్తోందని చెప్పి తేది 08.09.2025 రాత్రి 9:00 గంటల సమయంలో తన బైక్ పై బొల్లక్ పల్లి బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి, బ్రిడ్జ మీద నుండి మంజీర నదిలోకి తోసివేసి హత్య చేసినాము అని తెలిపాడు. ఆదివారం నమ్మదగిన సమాచారం పై బాన్సువాడ మండలంలోని కొయ్య గుట్ట చౌరస్తా వద్ద నిందితులు ఏ-1 ఎర్రోళ్ల బాలయ్య తండ్రి నాగయ్య వయస్సు 46 కులం ఎస్సీ మాదిగ మరియు ఏ-2 బోర్లం నుండి కొయ్యగుట్ట కు వస్తుండగా అరెస్టు చేసి, హత్యలో ఉపయోగించిన బైక్ మరియు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రోళ్ల బాలయ్యను రిమాండ్ కు తరలించారు. జూవేలైన్ బాలుడును జువెనేల్ అబ్జర్వేషన్ హెూం కు తరలించడం జరిగింది. ఇట్టి హత్య కేసు చేదన లో బాన్సువాడ డి ఎస్పి విటల్ రెడ్డి గారి పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, పిట్లం ఎస్ఐ వెంకట రావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర అబినందించారు.

## యాదవులకు అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు పోరాడతాం

**మేడిపల్లి,సెప్టెంబర్14(జనంసాక్షి):** జనాభా ప్రాతి పదికన యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడుగనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ రోజు మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని యాదవ సంఘ భవనంలో నిర్వహించిన కొండాపూర్ గ్రామ యాదవ సంఘ మావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు యాదవ్,శంకర్ యాదవ్, గుండెల నాగేష్ యాదవ్ ,మొండయ్య,మండల నాయకులు మహేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం కొండాపూర్ యాదవ సభ్యులు మొత్తం 64 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈకార్యక్రమంలో..కొండాపూర్ యాదవ సంఘ మహిళలు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**ఎల్లంపేట గ్రామం వెనుక తండా జీపీ కి చెందిన అజ్మీరా లింబా గారు 9రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది ,షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఈకార్యక్రమాలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచారా కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్యా రాజు రాథోడ్ బోడగుట్ట గ్రామా కమిటీ అధ్యక్షులు మాలోత్ సంతోష్ నాయక్ అజ్మీరా సంతోష్ నాయక్ బలరాం గ్రామా పెద్దలు పాల్గోనడం జరిగింది వారికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలునెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని ఇంకా రాబోవు రోజులో 42% బీసీ రిజర్వేషన్ల అమలు జరుగుతుందని అని అన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది కొత్త రేషన్ కార్డు గృహాలక్ష్మి పథకాలు కరెంటు ఫ్రీ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల అందించడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లోపు మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళ కి 2500 రూపాయలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు మరియు ప్రజాపాలనలో ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది.

# ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధి సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోం దని ,ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. అగ్రహారంలోని జేఎన్టీ యూ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమన్నారు .విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి,వెంటనే జేఎన్టీ యూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు,బిల్లా కృష్ణా హరి సిర్రం రవి, కటకం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య,గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు



**ఎడపల్లి, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రం లోని హజ రత్ అబ్దుల్లా షా హుస్సనీ ( యమని ) దర్గా ఉర్సు ఉత్స వాలు ఘనంగా జరిగాయి. కమిటీ ప్రతినిధి సయ్యద్ రహీం ఖాద్రి సాహెబ్ ఆధ్వర్యంలో ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల కు మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు వచ్చి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం మహా అన్నదానం నిర్వహి ంచి అనంతరం రాత్రి నిర్వహించిన కవ్వాలి ప్రతి ఒక్కరిని ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో సయ్యద్ రహీం ఖాద్రి సాహెబ్, షేక్ హైమద్ ఖాద్రి సాహెబ్, మచ్కూర్ గంగాధర్, సయ్యద్ ఇమ్రాన్ అలీ ఖాద్రి, చంద్రకాంత్ గౌడ్, ఎస్కే లతీఫ్, ఆఫ్రొజ్ లు పాల్గొనడంతో పాటు పూర్తి సహకారాన్ని అందించారు.

## కొత్తపల్లి బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ల పై అవగాహన సదస్సు



**జమ్మికుంట, సెప్టెంబర్ 14 ( జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని డీసీబీ బ్యాంకు కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ఫిక్స్డ్ డిపాజిట్ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సమ్మెట సురేష్ మాట్లాడుతూ బ్యాంకు లో ఫిక్స్డ్ డిపాజిట్ పట్ల, గోల్డ్ లోన్స్, సేవింగ్ అకౌంట్స్, ఇతర బ్యాంకింగ్ సేవలు గూర్చి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు మహమ్మద్ నభి, శ్రీలత,మహేష్, ప్రవీణ్, రిటైర్ ఉపాధ్యాయులు టి మోహన్ రావు, బుర్ర విటల్ తో పాటు 120 మంది విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 14 జనం సాక్షి**...మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం వైద్య సిబ్బంది ఆరోగ్య వైద్య హెల్త్ క్యాంపులు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక వైద్యాధికారి సృజన్ కుమార్ 401 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధి కారి సృజన్ కుమార్ మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల ఈగల లార్వా పెరగకుండా తిమ్మె ఫాస్ అనే ద్రవాన్ని పిచికారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో హిందీ భాష దినోత్సవం

**బోధన్, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ శివారులోని పాండుఫారంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మజ, హిందీ ఉపాధ్యాయురాలు కె. సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. అనంతరం హిందీ భాష ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. 1949 సెప్టెంబరు 14న హిందీ భాషను అధికారిక భాషగా ప్రకటించారన్నారు. ప్రతి ఒక్కరూ హిందీ భాష నేర్చుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష రెండవ స్థానంలో ఉందని చెప్పారు. విద్యార్థులతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిరుపేదకు ఆర్థిక చేయూత

**రాయికల్ సెప్టెంబర్ 14(జనం సాక్షి ):**రాయికల్ పట్టణానికి చెందిన సాధారణ బైక్ మెకానిక్ అయిన కట్టెకోల సుధాకర్ అర్చన దంపతులకు ఏడు నెలలు నిండకముందే కూతురు జన్మించడం జరిగింది. బిడ్డ బరువు కేవలం 800 గ్రాములు ఉండటం వలన డాక్టర్ మూడు నెలలు వెంటిలేటర్ పై ఉంచాలని సూచించారు. పెద్ద ఖర్చుతో కూడుకున్నది కావున ఆర్థిక చేయూతనివ్వాలని కోరిన వెంటనే రాయికల్ శ్రీ నవదుర్గ సేవా సమితి మార్కండేయ నగర్ వారి ఆధ్వర్యంలో సుధాకర్ దంపతులకు 28,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ "మానవసేవే - మాధవసేవ"గా ఇలాంటి కార్యక్రమంలో మా శ్రీ నవ దుర్గా సేవా సమితి ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గట్టు వినయ్, గొల్లవర్తిని భరత్, ముంజ సుజిత్, ఆనంద్, అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు మధు, శ్రీరాముల సాయి, ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, సంయుక్త కార్యదర్శి మానాల రాము, రాచకొండ సురేష్, పురోహితులు గట్టు నవీన్ పాల్గొన్నారు.



## గిరిజన బాలికల పాఠశాలలో హిందీ దివస్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాలలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ భారతదేశ అధికార భాషగా 1949 సెప్టెంబర్ 14న హిందీ భాషను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హిందీ భాషను మాట్లాడడం నేర్చుకుంటే భారతదేశం లోని అన్ని రాష్ట్రాలను తిరిగి రావచ్చని, భారతీయ భాష హిందీ ప్రతి ఒక్కరూ మాట్లాడడం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించింది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం హిందీ బోధించే ఉపాధ్యాయురాలని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ టూర్




**బోధన్, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :** బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్టడీ టూర్ లు వెళ్లారు. మహారాష్ట్రలోని నాందేడ్, సాంగ్లీ మార్కెట్లను సందర్శించి రైతుల స్థితిగతులను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా ఈ పర్యటన మూడు రోజులు ఉంటుందని, పర్యటనలో అన్ని అంశాలను పరిశీలించి రైతుల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ జనంసాక్షి తో తెలిపారు.

## ఆయన సేవలు అమోఘం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని రైతునగర్ గ్రామానికి వన్నె తెచ్చారు ఆ పోలీస్ అధికారి. ఆయనే రిటైర్డ్ బాలా నగర్ డీసీపీ పాలేరు సత్యనారాయణ. 34 ఏళ్ల దృఢమైన పోలీస్ సేవలతో సహచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో జన్మించి, ఉన్నత విద్యలతో అభివృద్ధి సాధించిన వ్యక్తిత్వ ఆయనది. 1991లో పోలీస్ విభాగంలో ప్రవేశం పొంది, 2025లో గౌరవప్రద పదవీ విరమణ పొందారాయన. స్పెషల్ ఆపరేషన్ టీం స్థాపక సభ్యునిగా మైలురాళ్లు సృష్టించిన అధికారి అయన. పోలీసు బలగాలకు శిక్షణాధ్యాపకుడిగా కొత్త తరాల వారికి మార్గదర్శిగా నిలిచారు అయన. సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ నిర్మాణానికి మూలకారకుడు అయన. రెండుసార్లు యూఎన్ మిషన్ శాంతి పరిరక్షక దళంలో పనిచేసిన ఘనత ఆయనది. సేవా పతకం, ఉత్తమ సేవా పతకంతో పాటు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ గ్రహీత అయన. అయన శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

### పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువలో పూడికతీత పనులు ప్రారంభం

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 14 జనంసాక్షి...**మండలంలోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కట్ట తెగిపోయి కాల్వను మట్టి చేరడంతో జెసిబిలతో తొలగించడం జరుగుతుందని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.భారీ వరద ప్రవాహం కారణంగా పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ కొట్టుకుపోయి కాల్వలో మట్టి దిబ్బలు పేరుకుపోయి ప్రవాహానికి తీవ్ర ఆటంకం జరగడంతో పంటల సాగు కొరకు ప్రధాన కాలువను బాగు చేయడం జరుగుతుందని తెలిపారు.



## మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

**కుంటలో మురికి నీరు చేరకుండా చర్యలు చేపట్టాలి**
**హుస్సేన్ సాగర్ తరహా మాదిగ కుంట మారాలి**
**వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**
**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్ సెప్టెంబర్14 (జనం సాక్షి ):**రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధి పథకం కింద రాయికల్ మున్సిపల్ కు 15 కోట్లు మంజూరైన నిధులతో అంబేద్కర్ విగ్రహం వద్ద గల మాదిగ కుంటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని మాదిగ కుంటను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన 15 కోట్ల నిధుల నుండి పట్టణంలో నెలకొన్న అత్యవసర ప్రాధాన్యత అంశాలకు,పనులకు వినియోగించాలని ముఖ్యంగా మురికి కాలువల నిర్మాణం ప్రధాన అంశంగా తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గతంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతం రాయికల్ మున్సిపల్ కూడా ఒకటని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టి డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారని,దానికి అనుగుణంగా స్థానిక అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.రాయికల్ పట్టణ నడిబొడ్డున ఉన్న మాదిగ కుంటను ప్రస్తుతం వచ్చిన నిధులలో ఐదు కోట్లు కేటాయించి ,పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి అన్నారు.కుంటలో మురికి నీరు చేరి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని,ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి కుంట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.కుంటలో పేరుక పోయిన మురికి నీరును తొలగించి శుభ్రం చేయించాలన్నారు.పటేల్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డు వెంబడి ఎఫ్ టి ఎల్ కంటే ఎత్తుగా మురికి కాలువ నిర్మాణం చేపట్టి కట్ట కిందికి మురికి నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులతో చరవాణిలో తెలిపారు. భూగర్భ జలాలు వృద్ధి చెందేందుకు కుంటలో ఎప్పుడు నీరు నిల్వ ఉండేలా ఎస్సారెస్పీ కెనాల్ అనుసంధానం చేస్తూ కుంటను పరిశుభ్రంగా ఉంచితే హుస్సేన్ సాగర్ జల దృశ్యం లాగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. కుంట సమస్య పరిష్కారం దిశగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.పట్టణంలో పారిశుద్ధ్య ప్రదాన అంశంతో పాటు మంచినీటి వ్యవస్థను కూడా చక్కదిద్దేల మున్సిపల్ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సేవ కోసం సెలవు లేకుండా పనిచేస్తున్నారని అలాగే సంబంధిత జిల్లా,మండల, గ్రామ అధికారులు సెలవులు తీసుకోకుండా అత్యవసర సమయంలో ప్రజలకు అండగా ఉండి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఇటిక్యాల్ బైపాస్ లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొప్పుల కట్ట మరమ్మతులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,దాసరి ఆదిరెడ్డి,గడ్డం గంగారెడ్డి,కడకుంట్ల నరేష్, రాకేష్ నాయక్,ఏలేటి జలంధర్,కొత్త పెల్లి గోపాల్, గుండేటి ఆనందం,సాగర్ ,రాజేష్, సంతోష్, రవీందర్,రాజారెడ్డి,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## నాడు స్వేచ్ఛ కోసమైతే నేడు హక్కుల కోసం పోరాడుదాం

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ పిలుపు**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :** నాడు దొరల పాలనలో ఇంట్లో తినాలే, దొరకాడ పని చేయాలే. అప్పుల చిట్టా అంటూ దొంగ లెక్కలు చూపుతూ తాతల నుంచి మనవళ్ల వరకు కొన్ని తరాలను వెట్టి చాకిరీ చేయించుకున్నారు. కులవృత్తులు వారి పని చేసుకోకుండా దొరలు, పటేల్, పట్వారీల వద్ద పనులు చేయాల్సిందే. ఇంట్లో ఉన్న రోకలి బండతో సహా, ప్రతి వస్తువుకు, పశువులకు పన్నులు కట్టాల్సిన పరిస్థితి. అలాంటి స్థితిలో స్వేచ్ఛ కోసం ఎర్రజెండా అండతో ప్రజలు పోరాటాల బాట పట్టారని, చాకలి ఐలమ్మ. దొడ్డి కొమురయ్యతో మొదలు సకల జనులు దొరలకు వ్యతిరేకంగా పోరాడారని, శాంతియుత నిరసనపై కాల్పులు చేపట్టడంతో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు సాయుధులై దొరలను గడీల నుంచి తరమికొట్టారన్నారు. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినంగా నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వాస్తవాలు–వక్రీకరణఅనే అంశంపై పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ చేపట్టారు. నాందేవ్ వాడ నుంచి హమాల్వాడీ బ్రిడ్జి, గాంధీ గంజ్, గాంధీ చౌక్ మీదుగా బస్టాండ్, రైల్వేస్టేషన్, ఎన్టీఆర్ చౌరస్తా నుంచి సుభాష్ నగర్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీ పొడవునా కార్యకర్తలు నాయకులు నినాదాలతో హోరెత్తించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అబ్బాస్ ప్రసంగించారు. దొరవద్ద వెట్టి చాకిరీ చేయడం ఇష్టం లేని చాకలి ఐలమ్మ 4 ఎకరాల్లో పంట సాగు చేసుకుంటే, పండిన పంటను విసునూరు రామచంద్రారెడ్డి తన గుండాలను పంటను తీసుకెళ్లాడని, దీంతో ఆమె సంఘం వారిని కలిసి ఫిర్యాదు చేయగా వారు ఇచ్చిన ఎర్రజెండాను తన భూములో పెట్టుకొని పంట పండించిందని.. దానిని సైతం తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన విసునూరు రామచంద్రారెడ్డి గుండాలకు ఎదురుతిరిగిందని తెలిపారు. ఎర్రజెండా ఇచ్చిన ధైర్యం, అండ, విజ్ఞానంతో ఎదురుతిరిగిన దొడ్డి కొమురయ్య సైతం వెట్టి నుంచివిముక్తి కల్పించాలని శాంతియుతంగా నిరసన చేపడితే, కాల్పులు జరిపారని దీంతో పోరాటంలో తొలి అమరుడు అయ్యాడు. శాంతియుతంగా నిరసన చేస్తే వినట్లేదని తుపాకులు పట్టాలని కమ్యూనిస్టులు పిలుపునిస్తే రైతులు, ప్రజలు ఆయుధాలుతో పాటు రోకలి, కొడవలి, పార ఇలా చేతికందిన ఆయుధాలు పట్టుకొని దొరలను తరిమి కొట్టారు. వెట్టి చాకిరి నుంచి ప్రజలకు విముక్తి కల్పించి.. దొరల ఆధీనంలో ఉన్న భూముల్లోంచి 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే. దొరలు నిజాం పంచన చేరి వారి గుండాలు, రజాకర్ల లను మళ్లీ గ్రామాలపైకి ఉసిగొల్పితే ఎర్రజెండా నిలబడిందని.. ఈ క్రమంలో 2 వేల మంది కమ్యూనిస్టులు చనిపోయారని తెలిపారు. సర్దార్ పటేల్ వచ్చి ఏం చేశాడని పండుగ చేసుకోవాలని అబ్బాస్ ప్రశ్నించారు. భారత సైన్యం ప్రవేశంతో మూడు రోజుల్లోనే నిజాం లొంగిపోగా, సైన్యాలు తిరిగి వెళ్లిపోకుండా మళ్లీ గ్రామాలకు దొరలతో కలిసి వచ్చి కమ్యూనిస్టులే లక్ష్యంగా చేపట్టిన కాల్పుల్లో 25 వందల మంది కమ్యూనిస్టులు రక్తతర్పనం చేశారని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. కార్మికులుగా పని చేస్తుంటే.. వారికి కనీస అవలంభిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో రైతుల భూములు లాక్కొని కార్పోరేట్లకు అప్పజెప్పేప్రయత్నం చేస్తున్నారని.. జిల్లా కార్యదర్శి సిర్పలింగం, అబ్బాస్ పాటలు పాడి కార్యకర్తలను నాయకులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నూర్జహాన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు జిల్లా కమిటీ సభ్యులు సుజాత, యేశాల విఘ్నేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే జయరమణరావు ఔదార్యం!పూసాలకు లారీ లోడు యూరియా

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చొ రవతో లారీ లోడ్ యూరియాను మున్సిపల్ పరిధి, పూసాలలో రైతులు పడుతున్న ఇబ్బందిని చూడలేక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో పూసాలకు పంపించడం జరిగిందని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ ఒక్కో రైతుకు రెండు బస్తాలు చొప్పున ఇప్పించడం జరిగిందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అందని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, ఇంకా రెండు లారీ ల లోడు యూరియా వస్తుందన్నారు. హమాలి ద్వారా లోడు యూరియా దిగుమతి చేసి రైతులకు అందించారు. అంతేకాకుండా, సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ రైతులకు టోకెన్ లు అందజేసి, సిబ్బంది దగ్గర ఉండి ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి, రైతులకు యూరియా అందజేశారు. ఈ కార్యక్రమంలో బావు నాగరాజు, బావు రాజేందర్, ఉస్తేం లక్ష్మీనారాయణ, కనుకుంట్ల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, చొప్పరి సది, కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు

## యూరియా కోసం స్పృహ తప్పి పడిపోయిన రైతు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** యూరియా కోసం రైతులకు ఇంకా తిప్పలు తప్పడం లేదు. ఆదివారం యూరియా బస్తాల కోసం క్యూ లైన్ గంటల తరబడి నిల్చున్న రైతు స్పృహ తప్పి పడిపోవడంతో, గమనించిన ఎస్సై వేణుగోపాల్, కానిస్టేబుల్ రమ వెంటనే రైతు ముఖంపై నీళ్లు చల్లడంతో రైతు స్పృహలోకి వచ్చారు. గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లో నిలుచున్న కానీ, సరిపోయేంత యూరియా దొరకపోవడంతో, అసలే పంట చేతికి వచ్చే సమయం దగ్గర పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించి వారిని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# గెలిచే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో నిలబెట్టాలి



**ఆర్మూర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** వచ్చే స్థానిక ఎన్నికలలో ఆర్మూ ర్ తో పాటు జిల్లాలో సత్తా చాటాలని ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. హైదరాబాద్ లోని ఎంఐఎం కార్యాలయంలో ఆదివారం ఆర్మూర్ పట్టణంతో పాటు నియోజక వర్గస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో ఎంఐఎం అభ్యర్థులను నిలబెట్టాలన్నారు. మైనార్టీలు అత్యధికంగా ఉన్న వార్డులలో ఎంఐఎం అభ్యర్థులు గెలవాలని చెప్పారు.అభ్యర్థుల గెలుపు కోసం ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో నిలబెట్టాలన్నారు. ఎంఐఎం నాయ కులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**12 నుండి 14 సెప్టెంబర్ 2025 వరకు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించినగ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణ రెడ్డి గారు పాల్గొని, బాల్యవివాహ నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమాన్ని సాధన ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నుండి గిరిజా జిల్లా కోఆర్డినేటర్, మమత, సంధ్య రాణి, విశ్వ జ్యోతి సి ఎస్ ఎం లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాల్యవివాహాలను నిర్మూలించడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలికల విద్యాభివృద్ధి మరియు భవిష్యత్తు రక్షణకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అవుతుందని తెలిపారు. చిన్నారుల హక్కులను కాపాడేందుకు సమాజం అంతా కలసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# నిరుపేద అమ్మాయి వివాహానికి కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చేయూత

**మెట్ పల్లి, సెప్టెంబర్ 14,(జనం సాక్షి)**మెట్‌పల్లి పట్టణానికి చెందిన సానియా బేగం యువతి కి వివాహ ఖర్చుల కొరకు 10,000 ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ప్రజల కష్టాలను విని స్పందించి అవసరమైన చోట సహాయం చేయడం నిజమైన ప్రజా సేవ అని బిఆరెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఏస్ నాయకుల ద్వారా సానియా బేగం కుటుంబ సభ్యులకు నగదు అందజెయడం జరిగింది.ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ సేవకు మారుపేరు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అని తెలిపారు.నాయకుడు అంటే కేవలం పదవిలో కూర్చోవడం కాదు, ప్రజల సంతోషం కోసం కృషి చేయడం వారు ఇబ్బందుల్లో తోడుగా నిలవడం ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యుల్లా భావిస్తూ ఎప్పుడూ అందరికీ అండగా ఉంటున్న ఎమ్మెల్యే సంజయ్ వారు ఈ సేవా హృదయం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటుందని,చిన్న సహాయం అయినా, అది ఒక నిరుపేద కుటుంబానికి మహా ఆశీర్వాదంగా మారుతుందనే విషయాన్ని మళ్లీ నిరూపించారని కొనియాడారు.డా కల్వకుంట్ల సంజయ్ సానియా బేగం కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి)** :జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ను బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోయిని శంకర్ మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సహకారంతో అభివృద్ధి బాగానే జరుగుతోందని, మీ పార్లమెంట్ నిధులు కూడా అందించి సహకారం అందించాలని కోరామని, దానికి ఎంపీ సానుకూలంగా స్పందించారని అన్నారు. అదేవిదంగా ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్ పటేల్, పార్టీ మండల ఉపాధ్యక్షులు గొండ్ల శ్రీనివాస్, హన్మగౌడ్, శ్రీనివాస్ జెట్టి, కాశీరాం, అహ్మద్, నర్సింగ్ రావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కళాశాలల బంద్‌కు బిఎస్ఎఫ్ మద్దతు

## ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14 (జనంసాక్షి)** :రాష్ట్రంలో కళాశాలలకు బకాయిపడ్డ ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్, 16వ తారీఖున తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నటువంటి 8000 కోట్ల రూపాయలు, ఇప్పటికే టోకెన్ జనరేట్ చేసినటువంటి 1200 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం మాత్రమే ప్రైవేటు విద్యాసంస్థల నిరసనకు మద్దతు తెలుపుతున్నామని, విద్యార్థులకు నష్టం చేసే చర్యలకు ప్రభుత్వంగాని, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు గానీ పూనుకుంటే ప్రతిఘటన చర్యలకు దిగుతామన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## జిల్లాకు రావలసిన 70 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి) పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, కళాశాలలు చేస్తున్న బంద్ కిభారతీయ విద్యార్థి మోర్చ మద్దతు వియం విఠల్‌భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ 8 వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ భారతీయ విద్యార్థి మోర్చ డిమాండ్ చేస్తుంది. గత నాలుగు సంవత్సరాలు నుండి ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వ , ప్రవేట్ కళాశాలలో రియంబర్స్మెంట్ రాకపోవడంతో డబ్బులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని కళాశాల అధికారులు, యజమాన్యాలు అంటున్నారు. ప్రవేట్ కళాశాల కూడా మూతపడే అవకాశం ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి. బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయకపోతే భారతీయ విద్యార్థి మోర్చ, ఇతరవిద్యార్థి సంఘంఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము..

# ఎడపల్లి యువకులను సన్మానించిన నాయకులు



**ఎడపల్లి, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :** శీనయ్య గుండె ఉన్నదే అనే యూట్యూబ్ పాటను చేసిన ఎడపల్లి గ్రామ యువకులు సంగెం శ్రీనివాస్, కమ్మరి వినోద్ లను ఆదివారం ఎడపల్లి నాయకులు అభినందిస్తూ సన్మానించారు. ఈ పాట ద్వారా మధ్యతరగతి కుటుంబ జీవనాన్ని పల్లెటూరి వాతావరణంలో చాలా చక్కగా వివరించరన్నారు. వారు ఇంకా ఉన్నతంగా ఎదగాలని వారు భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ, మాజీ సర్పంచ్ మాణిక్ ఎల్లయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, తుల్జాభవాని టీమ్ సభ్యులు, నర్సింగ్ రావ్, దేవిదాస్, పోల మల్లారెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు. అలాగే బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్) సైతం యువకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుతదితరులు ఉన్నారు.

# హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి)** :జిల్లాలో నిబంధనలు పాటించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. సంబంధిత శాఖ అధికారులు కనీసం కాలేజీలను తరచుగా తనిఖీలు చేయకపోవడం బాధాకరమన్నారు. కొన్ని ప్రైవేట్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలలు జాతీయ హెూటల్ నిర్వహణ, క్యాటరింగ్ టెక్నాలజీ కౌన్సిల్ లేదా రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి నుంచి అనుమతి తీసుకోకుండానే కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విదేశాల్లో అత్యుత్తమైన హెూటల్ లలో ఉపాధి కల్పిస్తామని మాయ మాటలు చెప్పి లక్షలకు లక్షలు తీసుకొని వారికి సరైన విద్యను అందించడంలేదని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రవేటు హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు గణేష్, నగర ఉపాధ్యక్షులు వేణు, నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## ట్రినిటీ ప్రైమరీ స్కూల్లో కబడ్డీ పోటీలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :**



పెద్దపల్లి ట్రినిటీ ప్రైమరీ స్కూల్లో జరిగినటువంటి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు బాలురు 177 మంది బాలికలు 191 మంది పాల్గొన్నారు .ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ట్రినిటీ విద్యాసంస్థల లిచైర్మన్ డి ప్రశాంత్ రెడ్డిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క పోటీలు మంచిగా ఆడి పెద్దపెల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ట్రినిటి విద్యాసంస్థల లిడైరెక్టర్ మమతాలి లిరెడ్డిలి పాల్గొన్నారు. మరియు పెద్దపెల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు నిజాంబాద్ లో ఈనెల 25 నుండి 28 వరకు జరుగుతాయని తెలిపారు. పెద్దపల్లి కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మయ్య ,శంకరన్న, కృష్ణయ్య , పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ వేల్పుల సురేందర్, పేట సెక్రెటరీ ,డి రమేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్, అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ షఫీ, రాజేందర్రెడ్డి, హరికృష్ణ ,పీటీలు భాస్కర్, వెంకటేష్,విష్ణు,ఆసియా బేగం,శివాని,ప్రణయ్,మంజు, పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త అందరి వారు

- జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ
- జమాతే ఇస్లామి నాయకులు అబ్దుల్ హై జావేద్... ఎంప మోహిద్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :** మహమ్మద్ ప్రవక్త అందరివారని జమాతే ఇస్లామి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్ హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్ అన్నారు. శనివారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా పెద్దపల్లి సివిల్ ఆస్పత్రిలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ సేవా కార్యక్రమాలు ఒక నెలపాటు జరగబోయే ప్రవక్త జన్మదినోత్సవ ఉత్సవాలలో భాగమని, ప్రవక్త మహ్మద్ సమస్త మానవజాతికి కరుణగా, ఆయన జీవితం దయ, న్యాయం, సత్యం, మానవతా సేవలతో నిండినదని, సమాజా నికి నిజమైన అవసరం ప్రవక్త (స.అ) జీవిత చరిత్రను తెలుసుకుని ఆయన చూపిన మానవతా మార్గంలో నడవడం, ఆయన బోధనలను అనుసరించడం ద్వారా నే సమాజంలో శాంతి, సహనం మరియు పరస్పర గౌరవం నెలకొంటాయని, రాబోవు రోజుల్లో వివిధ సామాజిక, విద్యా మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, విద్యార్థుల కోసం వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు, వికలాంగులకు పండ్లు, పేదలకు ఆహారం పంపిణీ, యువతలో అవగాహన కార్యక్రమాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ప్రవక్త (స.అ) చూపిన మానవతా మార్గాన్ని ఎంచుకొని యువత జీవితంలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామీ హిందీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, షోయబ్ ఉల్లఖాన్, సయ్యద్ ముజావుద్దీన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ, షేక్ అహ్మద్, ఎం ఏ కలీం, ఎం ఏ హాది, మొహమ్మద్ రఫీ, వహీద్, రోఫ్ అజీజ్, రహీం అజీజ్, ఫైజాన్ అన్వర్, ఆరిఫ్ ఉద్దీన్, జమీరుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :**



తెలంగాణలో యూరియా కొరత, రైతులు పడుతున్న గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు 6.12లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంవద్ద 1.76లక్షల యూరియా నిల్వలు ఉన్నాయని, అయినా యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు. రైతులకు యూరియా సరిగా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం యూరియా అడిగిన రైతులకు బేడీలు వేసి జైళ్ళకు పంపించిన ఘనతను మూటగట్టుకుందని గుర్తు చేశారు. రైతుల కన్నీళ్ళతో కాలం వెళ్ళదీస్తున్న ఇరుపార్టీలకు ప్రజలు తగిన గుణపాటం చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, జిఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కను కుంట్ల జోగేందర్, బొద్దుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## భూపాలపల్లి జిల్లా మాదిగ శక్తి అధ్యక్షుడిగా పులిగంటి మల్లేష్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :**
భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం చిన్న తూండ్ల గ్రామానికి చెందిన పులిగంటి మల్లేష్ ను మాదిగ శక్తి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు.ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ మాదిగలు ఆర్థిక,రాజకీయ, సామాజిక,విద్య,ఉద్యోగ,వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడానికి మాదిగ శక్తి సంస్థ కృషి చేస్తుందని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,మన్యవార్ కాన్షీరాంల ఆశయాల సాధనకు మాదిగ శక్తి నిరంతరం కృషి చేయాలని మల్లేష్ కు సూచించారు.తనపై నమ్మకంతో నియామకం చేసిన సురేందర్ సన్నీ కి,తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి రవికి మల్లేష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

## లోక్అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాది 4వ స్థానం



నుంచి రూ. 42 లక్షల 45 వేల 273 రూపాయలను తిరిగి బాధితులకు అందజే శామన్నారు. జిల్లాలో జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసినందుకు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు. జిల్లా ప్రజలెవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, %ష్ట్రజూ://ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% అయి దరఖాస్తు చేయాలని సీపీ సూచించారు. ఈ సందర్భంగా జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు సైబర్ క్రైమ్ ఏసీపీ వై. వెంకటేశ్వర్ రావ్, సీఐ ముఖిద్ పాషా, సీసీఆర్బీ సీఐ సతీష్, కోర్ట్ డ్యూటీ, సైబర్ సెల్ సిబ్బందిని సీపీ అభినందించారు.

## పంచాయతీ వద్ద ఘర్షణలో వ్యక్తి మృతి

రామడుగు(జనంసాక్షి):
పంచాయతీ వద్ద చోటు చేసుకున్న ఘర్షణలో వ్యక్తి మృతిచెందిన ఘటన రామడుగు మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండంలోని వెలిచాల కిష్టారావుపల్లి గ్రామానికి చెందిన చాట్ల నర్సయ్య(65)ను ఈ నెల 2న పద్మశాలి సంఘం వద్దకు పంచాయతీకి కోసం పిలవగా అక్కడ జరిగిన ఘర్షణలో చాట్ల గంగారం, అతడి కుమారుడు భాస్కర్, అతడి తమ్ముడి కుమారుడు విష్ణులు కలిసి నర్సయ్యపై దాడి చేయగా తీవ్రగాయాలపాలైన అతడిని పలు ఆస్పత్రుల్లో చికిత్స అనంతరం చివరికి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 14న మృతి చెందాడు. నర్సయ్య కూతురు కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె. రాజు ఎఫ్ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




### కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి రక్తదానం చేసిన సామాజిక సేవకుడు గంగిపల్లి విద్యసాగర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 14(జనంసాక్షి) :**

26వ సారి రక్తదానంచేసిన సాగర్



పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి కి కిడ్నీ సంబంధిత వ్యాధి తో కరీంనగర్ లోని ప్రయివేటు ఆసుపత్రిలో జాయిన్ అవగా వైద్యులు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని చెప్పడంతో జూలపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గంగిపెల్లి విద్యాసాగర్ ఆదివారం కరీంనగర్ లోని బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.దీనితో విద్యాసాగర్ తన 26 వ రక్తదానాన్ని పూర్తి చేసుకున్నారు.చిన్న వయసులో 26 సార్లు రక్తదానం చేసి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసాగర్ ని పలువురు అభినందించారు.

# కోట్లాది ప్రజల హృదయ స్పందన హిందీ భాష

**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**

సెప్టెంబర్ 14న , హిందీ భాషా దినోత్సవం సందర్భంగా హిందీ పండిట్ తీగల సత్యనారాయణ గౌడ్ ను గోపా ( గౌడ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) , రేణుకా మాత గౌడ సంఘం వేములవాడ వారి ఆధ్వర్యంలో గౌడ సంఘము లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ భారత దేశం లో అధిక సంఖ్యలో మాట్లాడే భాష హిందీ అని, అనేక రాష్ట్రాల్లో హిందీ భాష లోనే మాట్లాడుతారని, పలకడానికి సులభంగా అందరికీ అర్థమయ్యే భాష హిందీ అని, అక్షర జ్ఞానం లేని వారు కూడా అనర్గళంగా మాట్లాడే భాష అని, హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న, జరుపుకుంటారని, భారత జాతీయోద్యమం లో అఖిల భారతాన్ని జాగ్రుతం చేసి , ఏకతాటిపై నడిపేందుకు ఆనాడు హిందీ భాష తోడ్పడినదున గాంధీజీ స్పూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్ లో హిందీ ని కేంద్ర ప్రభుత్వ అధికార భాష గా గుర్తిస్తూ పొందుపరిచారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం అని, దేవనాగరి లిపిలో వ్రాయబడిన హిందీ భాష ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటారని,ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్



రాజేంద్ర సింహ తోపాటు హజారీ ప్రసాద్ ద్వివేది,కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త, సేథ్ గోవింద్ దాస్ లు ర్యాలీలు చేశారని, అందుకని 1949 సెప్టెంబర్ 14న బీహార్ రాజేంద్ర సింహ 50వ పుట్టిన రోజున హిందీని అధికారిక భాషగా స్వీకరించారని అన్నారు.భాష ఏదైనా అందరికీ అర్థమయ్యేది హిందీ , హిందీ కేవలం భాష కాదు, కోట్లాదిమంది హృదయ స్పందన అని, హిందీలో మాట్లాడుదాం, హిందీ భాషను గౌరవిద్దాం, హిందీ భాష గొప్పతనాన్ని చాటుదాం " అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, కార్యదర్శి కైరి లింగయ్య,రేణుకమాత గౌడ సంఘము అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్, విక్కుర్తి అంజయ్య గౌడ్, పులి రామ్ గోపాల్ బాలుసాని తిరుపతి గౌడ్, వేణు ,రామకిష్ట తదితరులు పాల్గొన్నారు.

### చిత్తశుద్ధి ఉంటే ఫీజు రీయింబర్స్‌మెంట్

# బకాయిలు విడుదల చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేముల వాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మా ట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్త వుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు.అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతు విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిర్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, పైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ సొసైటీ చైర్మన్ గాఇంగు రాములు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**



కామారెడ్డి జిల్లా బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన ఇంగు రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్ గా ఎన్నికైనట్లు రేపు అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. గతంలో సొసైటీ చైర్మన్ గా బీర్కూర్ గ్రామానికే చెందిన కొల్లి గాంధీ ఎన్నికవ్వగా అయన గత ఆరు నెలల క్రితం కొన్ని అనివార్య కారణాల వల్ల అయన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అనంతరం వైస్ చైర్మన్ గా ఉన్న మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఎన్నావార్ రాధాకృష్ణ ఇంచార్జి చైర్మన్ గా కొనసాగారు. దీంతో సొసైటీ పాలకవర్గం అందరి అభిప్రాయం మేరకు ఇంగు రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంగు రాములు డైరెక్టర్ గా ఎన్నికవ్వడం రెండవసారి కావడంతో అయనను చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. తనపై నమ్మకంతో చైర్మన్ పదవి వచ్చేవిధంగా సహకరించిన తమ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డిలతో పాటు బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ సొసైటీ డైరెక్టర్లకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## విజయ సాయి పాఠశాలలో

# జాతీయ భాషా దినోత్సవం

**బోధన్, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :**



బోధన్ పట్టణంలోని విజయ సాయి ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులు వర్ణమాల, పదబంధాల హిందీలో వారాలు, నెలలు, అంకెలు, ఆటలతో భాషా పరిజ్ఞానం, కథ, నాటిక, సంభాషణ, లేఖ, కవిత, దోహ, చౌపాయి, అవ్యయా భావ పదాలు వంటి అంశాలతో విద్యార్థులు చార్టులను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా. ఎస్. కృష్ణమోహన్ మాట్లాడుతూ, పిల్లలో భాషాభిరుచిని పెంపొందిస్తూ, ఆలోచనా జ్ఞానాన్ని అభివృద్ధి చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దినందుకు హింది విభాగం ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వీజోస్ ఐఆర్ చక్రవర్తి, పాఠశాల అకాడమిక్ ఇన్చార్జి సువర్చల, హింది ఉపాధ్యా యులు సతీష్ జోషి, జయశ్రీ, గంగాధర్, రేఖ, రజిత, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు**

**ఐఎంఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి)**



ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షన్హాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్,ఐఎంఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావా లని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ మరియు కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు ముక్రం, సయ్యద్ మీర్,అజీజ్ రెహమాన్, అహ్మద్ పాషా,కమిటీ సభ్యులు,ముస్లిం యువత పాల్గొనడం జరిగింది.

## సాహితీవేత్త డాక్టర్ "పత్తిపాక"కృషికి గౌరవం..

## అనువాద సాహిత్యం ఆవిష్కరించిన ప్రధాని

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 14 (జనసాక్షి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త పత్తిపాక మోహన్ కు అరుదైన గౌరవం లభించింది. డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాదం చేసిన సాహిత్య పుస్తకాన్ని ఆదివారం ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. అస్సామీలో అనురాధ శర్మ పూజారి రాసిన 400 పేజీల పుస్తకాన్ని తెలుగు సాహిత్య అకాడమీ, బాల సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత అనువాదకులు సిరిసిల్లకు చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువదించారు. భారతీయ భాషల ఇంద్రధనస్సులో పుస్తక ఆవిష్కరణ జరిగింది.సిరిసిల్లకు చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాద పుస్తకం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు రచయితల సంఘాలు సాహితీ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

**జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు**

**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనసాక్షి):**

వేములవాడ పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం నుండి కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం గుమ్మి పుల్లయ్య స్తూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద సుదర్శన్ పాల్గొని నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో వేములవాడ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ హయాంలో పేదల కోసం విస్తారమైన భూములు పంచడం జరిగిందని, 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రలో బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేశారు. నాంపల్లి పల్లగుట్ట, తిప్పపురం భూదిడకుంట, మర్రిపల్లి, వేములవాడ ఎల్లమ్మ వద్ద పేదలకు ఇచ్చిన భూములను బ్లాక్లిస్టులో పెట్టారని వాటిపై విచారణ జరిపి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలకే నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, రూరల్ మండల కార్యదర్శి పందుగ పోచమల్లు, భీడి కార్మిక సంఘం జిల్లా నాయకురాలు కె ,వి అనసూర్య, మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి పందుల మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు దు%శీ%ద్రపెల్లి రవీందర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, కళ్యేపెల్లి నర్సయ్య, కోరేపు క్రాంతి, పెంట లింగం, గాజుల రమేష్, గుమ్మి పుల్లయ్య వారసులు గుమ్మి పవన్, మధు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లాది ప్రజల హృదయ స్పందన హిందీ భాష

**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
సెప్టెంబర్ 14న , హిందీ భాషా దినోత్సవం సందర్భంగా హిందీ పండిట్ తీగల సత్యనారాయణ గౌడ్ ను గోపా ( గౌడ అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) , రేణుకా మాత గౌడ సంఘం వేములవాడ వారి ఆధ్వర్యంలో గౌడ సంఘము లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ భారత దేశం లో అధిక సంఖ్యలో మాట్లాడే భాష హిందీ అని, అనేక రాష్ట్రాల్లో హిందీ భాష లోనే మాట్లాడుతారనీ, పలకడానికి సులభంగా అందరికీ అర్థమయ్యే భాష హిందీ అని, అక్షర జ్ఞానం లేని వారు కూడా అనర్గళంగా మాట్లాడే భాష అని, హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న, జరుపుకుంటారని, భారత జాతీయోద్యమం లో అఖిల భారతాన్ని జాగ్రుతం చేసి , ఏకతాటిపై నడిపేందుకు ఆనాడు హిందీ భాష తోడ్పడినందున గాంధీజీ స్పూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్ లో హిందీ ని కేంద్ర ప్రభుత్వ అధికార భాష గా గుర్తిస్తూ పొందుపరిచారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం అని, దేవనాగరి లిపిలో వ్రాయబడిన హిందీ భాష ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటారని,ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్



రాజేంద్ర సింహ తోపాటు హజారీ ప్రసాద్ ద్వివేది,కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త, సేథ్ గోవింద్ దాస్ లు ర్యాలీలు చేశారని, అందుకని 1949 సెప్టెంబర్ 14న బీహార్ రాజేంద్ర సింహ 50వ పుట్టిన రోజున హిందీని అధికారిక భాషగా స్వీకరించారని అన్నారు. భాష ఏదైనా అందరికీ అర్థమయ్యేది హిందీ , హిందీ కేవలం భాష కాదు, కోట్లాదిమంది హృదయ స్పందన అని, హిందీలో మాట్లాడుదాం, హిందీ భాషను గౌరవిద్దాం, హిందీ భాష గొప్పతనాన్ని చాటుదాం " అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, కార్యదర్శి కైరి లింగయ్య,రేణుకమాత గౌడ సంఘము అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్, విక్కుర్తి అంజయ్య గౌడ్, పులి రామ్ గోపాల్ బాలుసాని తిరుపతి గౌడ్, వేణు ,రామకిష్ట తదితరులు పాల్గొన్నారు.

### చిత్తశుద్ధి ఉంటే ఫీజు రీయింబర్స్‌మెంట్

# బకాయిలు విడుదల చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతోందని, చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేముల వాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మా ట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్త వుతున్నా ఇప్పటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని అన్నారు. అగ్రహారం డిగ్రీ కాలేజీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేయాల్సిన స్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. 600-800 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు కలిగిన కాలేజీలో జేఎన్టీయూ విద్యార్థులను రెండు సంవత్సరాల ఒప్పందం పేరుతో మూడు సంవత్సరాలు నెట్టేస్తూ, వారికి కేటాయించిన భూమిలో ఇప్పటికీ భవన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికీ విద్యార్థుల సమస్యపై స్పందించకపోవడం శోచనీ యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేసి, వెంటనే జేఎన్టీయూ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రేగుల రాజకుమార్ మాట్లాడుతు విద్య, వైద్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ ఉంటే ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణారి, సిర్రం రవి, కటకం శ్రీనివాస్, వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, మైలారం శ్రీనివాస్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, వావిలాల నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, గుంటి కనకయ్య, జవ్వాజి రాజశేఖర్, డాక్టర్ వెంకన్న, కీసర యశ్వంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, హరీష్ గౌడ్, తడక రాజు, ముధం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ సొసైటీ చైర్మన్ గాఇంగు రాములు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**



కామారెడ్డి జిల్లా బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన ఇంగు రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైర్మన్ గా ఎన్నికైనట్లు రేపు అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. గతంలో సొసైటీ చైర్మన్ గా బీర్కూర్ గ్రామానికే చెందిన కొల్లి గాంధీ ఎన్నికవ్వగా అయన గత ఆరు నెలల క్రితం కొన్ని అనివార్య కారణాల వల్ల అయన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అనంతరం వైస్ చైర్మన్ గా ఉన్న మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఎన్నావార్ రాధాకృష్ణ ఇంచార్జి చైర్మన్ గా కొనసాగారు. దీంతో సొసైటీ పాలకవర్గం అందరి అభిప్రాయం మేరకు ఇంగు రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంగు రాములు డైరెక్టర్ గా ఎన్నికవ్వడం రెండవసారి కావడంతో అయనను చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. తనపై నమ్మకంతో చైర్మన్ పదవి వచ్చేవిధంగా సహకరించిన తమ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డిలతో పాటు బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ సొసైటీ డైరెక్టర్లకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :**



ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షన్హాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావా లని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ మరియు కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్య్ర కమంలో ఉపాధ్యక్షులు ముక్రం, సయ్యద్ మీర్,అజీజ్ రెహమాన్, అహ్మద్ పాషా,కమిటీ సభ్యులు,ముస్లిం యువత పాల్గొనడం జరిగింది.

## విజయ సాయి పాఠశాలలో

# జాతీయ భాషా దినోత్సవం

**బోధన్, సెప్టెంబర్ 14 ( జనంసాక్షి ) :**



బోధన్ పట్టణంలోని విజయ సాయి ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులు వర్ణమాల, పదబంధాల హిందీలో వారాలు, నెలలు, అంకెలు, ఆటలతో భాషా పరిజ్ఞానం, కథ, నాటిక, సంభాషణ, లేఖ, కవిత, దోహా, చౌపాయి, అవ్యయా భావ పదాలు వంటి అంశాలతో విద్యార్థులు చార్టులను ప్రదర్శం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డా. ఎస్. కృష్ణమోహన్ మాట్లాడుతూ, పిల్లలో భాషాభిరుచిని పెంపొందిస్తూ, ఆలోచనా జ్ఞానాన్ని అభివృద్ధి చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దినందుకు హిందీ విభాగం ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వీఆర్వో ఐఆర్ చక్రవర్తి, పాఠశాల అకాడమిక్ ఇన్చార్జి సువర్చల, హిందీ ఉపాధ్యా యులు సతీష్ జోషి, జయశ్రీ, గంగాధర్, రేఖ, రజిత, పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త డాక్టర్ "పత్తిపాక"కృషికి గౌరవం..

## అనువాద సాహిత్యం ఆవిష్కరించిన ప్రధాని

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 14 (జనసాక్షి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త పత్తిపాక మోహన్ కు అరుదైన గౌరవం లభించింది. డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాదం చేసిన సాహిత్య పుస్తకాన్ని ఆదివారం ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. అస్సామీలో అనురాధ శర్మ పూజారి రాసిన 400 పేజీల పుస్తకాన్ని తెలుగు సాహిత్య అకాడమీ, బాల సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత అనువాదకులు సిరిసిల్లకు చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువదించారు. భారతీయ భాషల ఇంద్రధనస్సులో పుస్తక ఆవిష్కరణ జరిగింది. సిరిసిల్లకు చెందిన డాక్టర్ పత్తిపాక మోహన్ అనువాద పుస్తకం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు రచయితల సంఘాలు సాహితీ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

### - జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు

వేములవాడ, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):
వేములవాడ పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం నుండి కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం గుమ్మి పుల్లయ్య స్తూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సిపిఐ పార్టీ ఇంచార్జ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద సుదర్శన్ పాల్గొని నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో వేములవాడ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ హయాంలో పేదల కోసం విస్తారమైన భూములు పంచడం జరిగిందని, 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్రలో బడుగు, బలహీన వర్గాల కోసం పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేశారు. నాంపల్లి పల్లగుట్ట, తిప్పపురం భూదిడకుంట, మర్రిపల్లి, వేములవాడ ఎల్లమ్మ వద్ద పేదలకు ఇచ్చిన భూములను బ్లాక్లిస్టులో పెట్టారని వాటిపై విచారణ జరిపి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలకే నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, రూరల్ మండల కార్యదర్శి పండుగ పోచమల్లు, భీడి కార్మిక సంఘం జిల్లా నాయకురాలు కె ,వి అనసూర్య, మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి పందుల మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు దు%శీ%డపెల్లి రవీందర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, కళ్ళేపెల్లి నర్సయ్య, కోరేపు క్రాంతి, పెంట లింగం, గాజుల రమేష్, గుమ్మి పుల్లయ్య వారసులు గుమ్మి పవన్, మధు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

